

నృత్యం చేస్తున్న విద్యార్థినులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలి

- వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమీక్షలో కలెక్టర్

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరులో స్పష్టమైన మార్పు రావాలన్నారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, హెల్త్ సబ్‌సెంటర్లు వారీగా వాటి పనితీరును సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గతంతో పోలిస్తే ప్రసవాల సంఖ్య తగ్గుతూ వస్తుందని గర్భిణుల వివరాల నమోదు పూర్తిస్థాయిలో జరగాలని, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఇటీవల కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా వెల్లడవుతుందని అత్యవసరమైతే తప్ప సిజేరియన్ చేయకూడదని మహిళల దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా సాధారణ ప్రసవాల కోసం పూర్తిస్థాయిలో కృషి చేయాలన్నారు. సిజేరియన్‌లు ఎక్కువగా జరుగుతున్న ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌లు, ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్యాధికారులు, ఆయా విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సత్ఫలితాలు సాధించాలన్నారు. వ్యాక్సినేషన్ నూటికి నూరు శాతం జరగాలని, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్ల నూతన భవనాల నిర్మాణాల స్థితిగతులు, పనుల పురోగతి, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, సమకూర్చాల్సిన సదుపాయాలపై పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ, వివిధ విభాగాల వైద్యాధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

పంటలకు సరిపడా ఎరువుల నిల్వలు

మాక్లూర్, జూలై,4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఖరీఫ్ సీజన్ పంటలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఎవరు కూడా ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ డి. వినయ్‌కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని అమ్రాద్ సహకార సంఘం ఎరువుల గోదాంలు కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి సరిపడా ఎరువులు అందుతున్నాయని ఆయన ప్రశ్నించారు. పూర్తి స్థాయిలో స్టాక్ అందుబాటులో ఉందని జిల్లా వ్యాప్తంగా ఎరువులు అందేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి

మిగతా 8వ పేజీలో...



రథం లాగుతున్న భక్తులు

వైభవంగా జగన్నాథ రథయాత్ర

- నగరంలో జగన్నాథుడికి దారిపొడవునా భక్తుల నీరాజనాలు
- పూజలు చేసిన పోలీసు కమిషనర్ సాయిచైతన్య
- రథయాత్రలో పాల్గొన్న విదేశీ భక్తులు

నిజామాబాద్ కల్చరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో శుక్రవారం కంఠేశ్వర్ ఇస్కాన్ శాఖ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై సుభద్ర, బలరాముడు సమేతుడై జగన్నాథుడు రథంపై ఊరేగాడు. నీలకంఠేశ్వర ఆలయం నుంచి బయలుదేరిన రథోత్సవం భక్తుల జగన్నాథుని నామస్మరణలతో ముందుకు సాగింది. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు భక్తిగీతాలపై నృత్యాలు చేశారు. కంఠేశ్వర్ నుంచి బయలుదేరిన జగన్నాథ రథయాత్ర అయ్యప్ప టెంపుల్, రైల్వే కమాన్, ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్, తిలక్‌గార్డెన్, బస్టాండ్, దేవిరోడ్ చౌరస్తా, గాంధీచౌక్, నెహ్రూపార్క్, పెద్ద పోస్టాఫీస్, పెద్దబజార్, మల్టీప్లెక్స్ చౌరస్తా, గాయత్రీనగర్ చౌరస్తా, పూలాంగ్ చౌరస్తా మీదుగా విజయలక్ష్మి గార్డెన్ వరకు సాగింది. జగన్నాథుని రథయాత్రలో విదేశీయులు పాల్గొని తన్మయత్వం చెందారు. భక్తులతో కలిసి స్వామిజీని దర్శించుకోవడం ఆనందంగా భావించారు. రథానికి దారిపొడవున భక్తులు మంగళహారతులతో, కొబ్బరికాయలతో నీరాజనాలు పలికారు.



భక్తులను అనుగ్రహించడానికే జగన్నాథుడు..

భక్తులను అనుగ్రహించడానికే జగన్నాథుడు మనకు దర్శనమిచ్చారని ప్రణవానందదాస్ ప్రవచనం చేశారు. జగన్నాథుడు భక్తులు దర్శించుకునేందుకు వీలుగా ఇందూరులో గొప్ప వేదికగా చేసుకొని మనందరిని ఉద్ధరించడానికే ఈ రోజున వచ్చారని అన్నారు. స్వామి భక్తులను అత్యంత ప్రియులుగా భావించి మన కష్టాలను తొలగించడానికే విగ్రహ రూపంలో జగన్నాథుడు ఉన్నాడని అన్నారు. భాగవతంలో శ్రీకృష్ణుడు పనిచేసుకుంటూ వెళ్లండి మిగతావన్నీ నేను చూసుకుంటానని ప్రబోధించారని అన్నారు. శ్రీకృష్ణుడు కలియుగం వరకు తన ప్రభావం ఉంటుందని నాడు కురుక్షేత్రంలోనే మనందరికి హితబోధ చేశారని అన్నారు. అధ్యక్షుడు రామానంద ప్రభూరాయ్ దాస్ మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథుని రథయాత్రను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సంవత్సరం పొడవునా ఇస్కాన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు విజయవంతంగా జరుపుకొంటున్నామని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ సాయి చైతన్య

జగన్నాథుడు దర్శనమివ్వడం ఆనందంగా ఉంది : సీపీ సాయిచైతన్య

భక్తులను అనుగ్రహించడానికి జగన్నాథుడు రథంపై దర్శనమివ్వడం ఆనందంగా ఉందని పోలీసు కమిషనర్ సాయిచైతన్య అన్నారు. భక్తులు జగన్నాథుని రథయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. భగవంతుని అనుగ్రహంతో సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని ఆయన కాంక్షించారు. ఇందులో అసిస్టెంట్ కమిషనర్ రాజావెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ కర్ర వెంకట శివకుమార్, స్వామి యాదవ్, అధిక సంఖ్యలో భక్తులు, కళాకారులు పాల్గొన్నారు.



రథయాత్రలో డప్పు కళాకారుల ప్రదర్శనలు



జగన్నాథ వేషధారణలో చిన్నారులు



రథయాత్రలో విదేశీయులు



రెంజల్‌లో బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు

నత్తనడకన.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- జిల్లాలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా.. ఇంకా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టని లబ్ధిదారులు
- పెరుగుతున్న ఇళ్ల నిర్మాణ సామగ్రి ధరలు
- మహిళా గ్రూప్ సభ్యులకు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు
- ఇళ్లను నిర్మించే విధంగా యంత్రాంగం చర్యలు
- జిల్లాలో మొదటి విడతగా 16671 ఇళ్ల మంజూరు

నిజామాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా నిర్మాణానికి ముందుకు రావడం లేదు. నిర్మాణానికి అవసరమయ్యే డబ్బులు లేకపోవడంతో కొన్ని గ్రామాల పరిధిలో లబ్ధిదారులు వెనకడుగు వేస్తున్నారు. మరికొన్ని గ్రామాల పరిధిలో కొంతమేర ఉన్న డబ్బులతో నిర్మాణాలు మొదలు పెడుతున్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం బట్టి నిధులను విడతల వారీగా విడుదల చేయనుండడంతో లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునేందుకు తిప్పలు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా పూర్తిస్థాయిలో సరిపోయే అవకాశం లేకపోవడం వల్ల మరికొన్ని డబ్బులను సమకూర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టిన సమయంలోనే మెటీరియల్ ధరలు పెరగడం కూడా వారిపైన అదనపు భారం పడుతోంది. జిల్లాలో మంజూరైన మొత్తం ఇళ్ల నిర్మాణం చేసేందుకు అధికారులు పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంఘాల లబ్ధిదారులు ఉంటే వారు ఇళ్లు నిర్మించుకునేందుకు 50వేల నుంచి 2లక్షల రూపాయల వరకు బ్యాంక్ లింకేజీ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఇళ్లను నిర్మించుకునే విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు.

ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇళ్లు

జిల్లాలో ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేసింది. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించింది. గత ప్రభుత్వ హయాంలో కొద్ది మందికే డబుల్ బెడ్‌రూమ్‌లు రావడంతో ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు పెట్టుకున్నారు. మొదటి విడత కింద అన్ని నియోజకవర్గాల పరిధిలో పేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ప్రతి ఇళ్లకు 5లక్షల రూపాయలను అందించనున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ ఇళ్లను 400అడుగుల నుంచి 600అడుగుల మధ్యన నిర్మాణం చేసుకోవాలి. ఈ ఇళ్ల కోసం అవసరమైన ఇటుక, ఇసుకను కూడా ఉచితంగానే అందిస్తున్నారు. జిల్లాలో మొదటి విడత కింద 16671 ఇళ్లను మంజూరు చేశారు. వీటిలో ఇప్పటి వరకు 8029 ఇళ్లకు మార్కింగ్ చేశారు. ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా పోత్సాహం అందిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1748 ఇళ్లు బేసిమిట్ లెవల్ పూర్తికాగా, 210ఇళ్లు గోడల వరకు అయ్యాయి. మరో 77ఇళ్లు స్లాబ్ స్టేజ్‌కి వచ్చాయి. ఈ ఇళ్ల నిర్మాణం బట్టి నిధులను ఇవ్వనున్నారు. బేస్‌మెంట్ లెవల్‌లో లక్ష రూపాయలు, గోడల పరిధిలో లక్ష రూపాయలు, స్లాబ్ పరిధిలో 2లక్షల రూపాయలు మొత్తం పని పూర్తయినంక మరో లక్ష రూపాయలను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టే సమయం నుంచే మెటీరియల్‌కు సంబంధించిన ధరలు కూడా భారీగా పెరిగాయి. కంకర, రాళ్లు, సిమెంట్, ఐరన్, ప్లంబింగ్‌కు సంబంధించిన వస్తువుల ధరలు ఎక్కువ మొత్తంలో పెరిగాయి. గతంలో కట్టరౌతు ధర ట్రిప్పుకు 2500 నుంచి

మిగతా 8వ పేజీలో...

పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించిన గడుగు గంగాధర్



రైతు కమిషన్ చైర్మన్‌తో కలిసి పంటలను పరిశీలిస్తున్న గడుగు

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చౌదరిపల్లి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర రైతు కమిషన్ బృందం పర్యటించింది. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గడుగు గంగాధర్, కేవీఎన్ రెడ్డి, గోపాల్‌రెడ్డిలతో పాటు వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు ఆదర్శ రైతు కాశమల్ల వెంకట్రాములు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. పట్టుపురుగుల పెంపకం చేపడుతున్న రైతు కాశమల్ల మల్లేష్ ఫామ్‌ను పరిశీలించి మల్బార్ సాగు ద్వారా ఎలాంటి లాభాలు ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతకాలం నుంచి సాగు చేస్తున్నారో అనే విషయాలను రైతు కమిషన్ బృందం అడిగి తెలుసుకుంది.



యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

కోటగిరి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోటగిరి ఎస్‌ఐ సునీల్ సూచించారు. మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, సైబర్‌క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసగా మారితే ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నూతన అధ్యక్షుడిని సన్మానించిన కోటపాటి


బీజేపీ నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న కోటపాటి

ఆర్మూర్ రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎం.రామచంద్రరావును శుక్రవారం పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు సన్మానించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రామ చంద్రరావును కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. నూతన అధ్యక్షుడి ఆధ్వర్యంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

నవీపేట,జూలై4(ఆంధ్రజ్యోతి): మూడునెలలుగా పెండింగ్‌లో ఉన్న తమ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ సిబ్బంది ఎంపీడీవో నాగనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. మూడునెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో తమకు కుటుంబ పోషణ భారంగా మారిందని వారు వాపోయారు. కార్యక్రమంలో కారోబార్లు మీన్ కుమార్, నరేష్, రంజిత్, గంగారాం పాల్గొన్నారు.

'హామీలు అమలు చేయకపోతే గుణపాఠం తప్పదు'

మోర్తాడ్, జూలై,4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తగిన గుణపాఠం తప్పదని, రైతాంగ పోరాటాల స్ఫూర్తితో కేంద్రం మెడలు వంచుదామని అఖిలభారత ఐక్య రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మోర్తాడ్‌లో జరిగిన ఏఐయూకేఎస్ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి జిల్లా సంయుక్త జిల్లాల ప్రథమ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహాసభ ప్రారంభానికి ముందుగా సంఘం జిల్లా అధ్యక్షుడు సార సురేష్ జెండావిష్కరించారు. అనంతరం అమరవీరుల సంతాప తీర్మానం ఆమోదించి అమరవీరులకు నివాళులు అర్పించారు. మహాసభలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రామకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవరాం, జిల్లా అధ్యక్షుడు ఎస్.సురేష్, జిల్లా నాయకులు కొమ్ముల గంగాధర్, బి.కిషన్, బాబన్న, జి. కిషన్, అశోక్, పరమేష్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఆర్. దామోదర్, ఎం.లింబాద్రి, ఎం. శేఖర్, నడ్పి నర్సయ్య పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రత పాటించాలి'

భీమ్‌గల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులలో శుక్రవారం డ్రైడే సందర్భంగా కమిషనర్ గోపు గంగాధర్ ఆధ్వర్యంలో సిబ్బందితో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నీరునిల్వలు ఉన్న ప్రాంతాలలో ఆయిల్స్ బాల్స్ వేయడం, దోమల నివారణకు స్ప్రెయింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ శానిటేషన్ , మెప్మా, మెడికల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఐటం నెం: 17

ముప్కాల్ : ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, దోమల ద్వారా వచ్చే మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా వ్యాధుల గురించి తెలియజేసి వాటిని రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సీహెచ్ మురళి, పాఠశాల ప్రత్యేకాధికారి వినోద, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నాను.

కోటగిరి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో చందర్ సూచించారు. పొతంగల్ మండలంలోని జల్లాపల్లి గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పాఠశాలలు, పరిసరాలను పరిశీలించారు. మురుగునీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్ టౌన్ : మున్సిపల్ పరిధిలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 9, 24 వ వార్డులలో కమిషనర్ పరిశీలించి రోడ్డుపై నీరు నిలిచిన ప్రదేశంలో ఆయిల్ బాల్, గంబూషియా చేపల్ని వేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి తుక్కారం, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ

నందిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో శుక్రవారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ నిర్వహించారు. అలాగే చౌడమ్మ కొండూర్, వెల్మల్ గ్రామాల్లో కొమురయ్య వర్ధంతిని వేర్వేరుగా నిర్వహించారు.

కోటగిరి : పొతంగల్ మండల కేంద్రంలో శుక్రవారంకుర్మ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని శాస్త్రీనగర్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దొండి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొండి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నందిపేటలో డీఎస్పీ జెండావిష్కరణ

నందిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐలమ్మ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన గద్దెపై శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ జెండాను రాష్ట్ర నాయకులు సుమన్, ప్రేమ్ సాగర్ ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహిపాల్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు భూమేష్, విక్రమ్, గంగాధర్, రాము, అశ్విత్, మాక్లూర్ మండల అధ్యక్షులు కిషన్, నవీపేట మండల నాయకులు ప్రవీణ్, రాజు తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

ఆర్మూర్ టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్ అన్నారు. గత మూడురోజులుగా పీడీఎస్ రాష్ట్ర పిలుపులో భాగంగా పట్టణంలోని పీజీ, డిగ్రీ కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ విజయవంతం అయిందన్నొంనను. తక్షణమే విడుదల చేసి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్ నాయకులు హుసెన్, రాహుల్, సాయి, కళ్యాణ్, పవన్, రహ్మాన్ పాల్గొన్నారు.

'సమ్మెను జయప్రదం చేయండి'

ఆర్మూర్ టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న జరిగే సమ్మెను అన్ని రంగాల కార్మికులు, రైతులు, విద్యార్థులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ సత్యనారాయణకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సాగుభూమి, పంట దశ ఆధారంగా ఎరువులు ఇవ్వాలి

- జిల్లా వ్యవసాయాధికారి వీరస్వామి


పచ్చలనడ్కుడలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

వేల్పూర్, జూలై,4 (ఆంధ్రజ్యోతి): పట్టాపాస్ బుక్‌లో సాగుభూమి విస్తీర్ణం, పంట దశ ఆధారంగా ఎరువులు ఇవ్వాలని, దానివల్ల యూరియా సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి వీరస్వామి సొసైటీల సిబ్బందికి సూచించారు. శుక్రవారం వేల్పూర్ మండలంలోని వేల్పూర్, మోతె, పడిగెల్, పచ్చలనడ్కుడ సొసైటీ పరిధిలో ఉన్న ఎరువులను నిల్వచేసే గోదాంలను ఏవో శృతితో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏవో శృతి, ఏఈవోలు, ఆయా సొసైటీ కార్యదర్శులు, రైతులు తదితరులున్నారు.

కోటగిరి : యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందవద్దని, సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నాయని కోటగిరి వ్యవసాయ అధికారి రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘం, ప్రైవేటు దుకాణాల్లో, కొత్తపల్లి సహకార సంఘంలో శుక్రవారం నిల్వ ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. గోదాముల్లో ఎరువుల నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకోవడంతో పాటు రికార్డులను పరిశీలించారు. కృత్రిమ యూరియా కొరత సృష్టించవద్దని, రైతులకు అవసరం మేరకు ఎరువులను అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సునీల్, ఏఈవోలు, సహకార సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్ : రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఆర్మూర్ మండల వ్యవసాయాధికారి హరికృష్ణ తెలిపారు. శుక్రవారం మండలంలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆయన సందర్శించి యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాక్లూర్ : పంటలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నట్లు మండల వ్యవసాయాశాఖ అధికారి పద్మ వెల్లడించారు. మండలంలో నిల్వ ఉంచిన యూరియా బస్తాలను ఆమె శుక్రవారం పరిశీలించారు. అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆమె చెప్పారు.

మోర్తాడ్ : మండలంలోని శెట్‌పల్లి, మోర్తాడ్ సొసైటీలలో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారి హరీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం శెట్‌పల్లి సొసైటీ పరిధిలోని ధర్మోరా, మోర్తాడ్ సొసైటీ పరిధిలోని వడ్యాట్ రైతులకు యూరియా సరఫరా చేశారు. రైతులకు అవస రానికి సరిపడా యూరియా అందిస్తామని హరీష్‌కుమార్ అన్నారు. ఇప్పటి వరకు మండలానికి 10166.65 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని మండల వ్యవసాయాధికారి తెలిపారు.

రెంజల్ : రైతులు అధైర్యపడవద్దని మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీ గోదామును ఆయన పరిశీలించారు. గోదాములో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకుండా రైతుల అవసరం మేరకు గోదాములో స్టాక్ అందుబాటులో ఉందని, రైతులకు అవసరం మేరకు యూరియా అందజేస్తామన్నారు. రైతులు అపోహలు నమ్మవద్దన్నారు. సొసైటీలో యూరియా వివరాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఇంద్రసేన్, సిబ్బంది కిషోర్ తదితరులున్నారు.

ఎడపల్లి : మండలంలో ఉన్న మూడు సహకార సంఘాల పరిధిలోని ఏడు గోదాములలో యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రస్తుతం 170 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని అవసరాలకు తగ్గట్టు ఎప్పటికప్పుడు యూరియా తెప్పించడం జరుగుతుందన్నారు. రైతులు మూడుదఫాలకు ఒకేసారి కాకుండా, ఒక దఫా చొప్పున మూడు దఫాలు యూరియా తీసుకువెళ్లాలన్నారు.

అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

మాక్లూర్, నందిపేట్, జూలై,4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి తిరుమలపూడి రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల అనంతరం కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను మరింతగా పెంచేందుకు గాను అధ్యాపకులు ఇంటింటి వెళ్లి ప్రచారం నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. పదోతరగతి పాసైన ప్రతీ విద్యార్థిని కళాశాలలో చేర్పించేందుకు కృషిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చిన్నయ్య తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షేమ పాఠశాలను పరిశీలించిన కమిషనర్

ఆర్మూర్ టౌన్, జూలై,4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటలను పరిశీలించి విద్యార్థుల సమస్యలతో పాటు సిలబస్, సంబంధిత అంశాలపై అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, వర్షకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

'బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు'


వ్యాపారసముదాయాలను తనిఖీ చేసిన లేబర్ అధికారులు

రుద్రూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని లేబర్ అధికారి నరేందర్ రాజ్ అన్నారు. శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలో లేబర్ అధికారి నరేందర్ రాజ్, పోలీసుబృందం ఎస్‌ఐ పీటర్, చైల్డ్‌హెల్ప్‌లైన్, ఎన్‌జీవో సమన్వయకర్తల ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా మెకానిక్‌షాపులు, దుకాణ సముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. బాలకార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం అనేకచట్టాలు, కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. పిల్లలను వారి బాల్యం నుంచి దూరం చేస్తూ వారి విద్యాభివృద్ధికి అటంకం కలిగించే బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం చాలా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌హెల్ప్‌లైన్ బృందం, పోలీసు బృందం పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసిడింగ్ కాపీల అందజేత

ఆర్మూర్‌టౌన్, జూలై,4 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ రాజు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శేఖర్, విజయ్, వార్డు ఆఫీసర్‌లు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

ఆర్మూర్ టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సన్నరకం వడ్లు పండించిన ఇప్పటివరకు రైతుకు బోనస్ రాలేదని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యూరియా ఎరువులు లేక రైతులు గట్టల తరబడి ఎదురు చూస్తున్నా ఫలితం లేకుండా పోతుందని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు వేసిన పంట నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తెప్పించుకుని రైతులకు సరిపడా ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, ఖాందేష్ శివ, తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా సిద్దిరామేశ్వర్

రెంజల్,జూలై 4(ఆంధ్రజ్యోతి): మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు రెంజల్ మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన శ్రీనివాస్‌రావు పదోన్నతిపై ఆసిఫాబాద్ ఏడీఏగా పదోన్నతి పొందడంతో ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిగా సిద్దిరామేశ్వర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానని ఆయన అన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ఎడపల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని జానకంపేట గ్రామ శివారులో గల కమిషనరేట్ ట్రైనింగ్ సెంటర్‌లో 12వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా జూన్ 27న ప్రారంభమైన శిక్షణలో శుక్రవారం ఫైర్ ఫైటింగ్ డిమాన్‌స్ట్రేషన్‌పై నిజామాబాద్ ఎస్ఎఫ్ఓ శంకర్, ఫైర్ కార్యాలయ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఓ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకునే జాగ్రత్తలపై ఎన్‌సీసీ కాడెట్‌కు క్షుణ్ణంగా అర్థమయ్యేలా ఫైర్ సిబ్బంది వివరించి అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో 12వ బెటాలియన్, ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎన్‌సీసీ అధికారులు తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన తహసీల్దార్

ఎడపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎడపల్లి గ్రామ శివారులో ఉన్న తెలంగాణ బాలికల గురుకల పాఠశాల, కళాశాలను ఎడపల్లి తహసీల్దార్ దత్తాద్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఎడపల్లిలో గల గురుకుల పాఠశాలను పరిశీలించానని, గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను, వంటగది, మూత్రశాలలను పరిశీలించానన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ప్రశాంతం

ఎడపల్లి, జులై04(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎడపల్లి గ్రామ శివారులో ఉన్న తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 6, 7,8, తరగతిలో ఉన్న ఖాళీ సీట్లభర్తీకి శుక్రవారం రాత పరీక్ష నిర్వహించామని పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్ తెలిపారు. పాఠశాలలో 6, 7, 8 తరగతులకు గాను మొత్తం 35 సీట్లు ఖాళీలు ఉండగా 351 మంది దరఖాస్తులు చేసుకున్నారని, 334 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరు అయ్యారని 17 మంది గైర్హాజరు అయ్యారన్నారు.

రామారెడ్డిలో మండల కిసాన్ సంఘ్ సమావేశం

రామారెడ్డి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండల భారతీయ కిసాన్ సంఘ్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నారెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో పలు సమస్యలు చర్చించారు. రైతులకు రుణమాఫీ, కరెంటు సమస్యలపై చర్చించారు. అనంతరం సన్నాలకు బోనస్‌పై కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పైడి విట్టల్ రెడ్డి పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కొడగండ్ల రాజశేఖర్, లింగం రైతులు పాల్గొన్నారు.

'ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి'

రామారెడ్డి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంథని సామ్యెల్ మాదిగ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ముప్పై సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో అవమానాలు, అవరోధాలు ఎదుర్కొంటూనే మాదిగ కులాలకు ఎన్నో హక్కులు, అవకాశాలు, సాధించిందని తెలిపారు.

సార్వత్రిక విద్యతో ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు

సదాశివనగర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక విద్యతో కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చునని స్కూల్‌ఫర్ సొసైటీ రాష్ట్ర పరిశీలకులు ఏ పద్మజ తెలిపారు. శుక్రవారం సదాశివనగర్ మండలం కల్వరాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సార్వత్రిక విద్యా పాఠశాల ప్రవేశాలను పరిశీలించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రవీందర్, ఎన్‌జీవో అహ్మద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

మెనూప్రకారం భోజనం అందించాలి

దోమకొండ, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో విజయ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న అన్నివసతులను సద్వినియోగం చేసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, దుస్తులు అందించాలని మరుగుదొడ్లుశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ కల్పించిన వసతులన్నింటినీ సమకూర్చాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు రైజింగ్ పోటీలు

సదాశివనగర్, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారావుపేట్ ఉన్నత పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వస్తువుల నాణ్యత ప్రమాణాలపై పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాండర్ట్‌క్లబ్ మెంటర్ కృష్ణారావు మాట్లాడుతూ భారతదేశంలో నాణ్యతా ప్రమాణాలు అభివృద్ధి చేయడం బీఐఎస్ ప్రధాన పాత్ర అని, వివిధ పరిశ్రమల ఉత్పత్తుల ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో, ల్యాబ్ ద్వారా పరిక్షించి ఐఎస్ఐ గుర్తుతో ధృవీకరించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరికీ వివిధ వస్తువుల స్టాండర్డ్ తెలిసేలా విద్యార్థులు ప్రచారం చేయాలని తద్వారా నాణ్యమైన వస్తువులు ప్రజలందరికి చేరువవుతాయన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలి

సదాశివనగర్, జూలై 4(ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్సై పుష్పరాజ్ అన్నారు. సదాశివనగర్ ఎస్సైగా శుక్రవారం పుష్పరాజ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు రాజంపేట ఎస్సైగా పనిచేసిన పుష్పరాజ్ బదిలీపై ఇక్కడికి రాగా ఇక్కడ పనిచేసిన రంజిత్ బదిలీపై దేవునిపల్లికి వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి సిబ్బంది స్వాగతం పలికారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

నసురుల్లాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక దయానంద్ అన్నారు. శుక్రవారం మండలంలోని నెమలి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు లబ్ధిదారు త్వరగా చేపడితే విడుతల వారీగా లబ్ధిదారులకు బిల్లులను అందజేస్తామని ఆయన తెలిపారు. అనంతరం డ్రైడేఫ్రైడే లో భాగంగా వర్షాకాలం దృష్ట్యా నీటిని నిల్వ ఉంచరాదన్నారు.ఆయన వెంట ఎంపీడీవో సూర్యకాంత్, గ్రామపంచాయతీ సెక్రెటరీ హనుమవ్వ, ఏపీఓ సౌజన్య, టెక్నికల్ అసిస్టెంట్ బలరాం, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పొతంగల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ


పొతంగల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

కోటగిరి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నభోజనాన్ని ఎంపీడీవో చందర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్, పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

వేల్పూర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వ హించారు. పీహెచ్‌సీ డాక్టర్ వీణ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. నలుగురు విద్యార్థులకు అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతీరోజు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, రోడ్లపై విక్రయించే తినుబండారాలను ఎట్టి పరిస్థితిలో తినకూడదని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశవర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కళాబృందంతో మత్తుపదార్థాలపై అవగాహన

మోర్తాడ్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పోలీసుకళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫోన్‌వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలు ధూమపానం, మద్యపానం వల్ల వచ్చే నష్టాల గురించి పాటల ద్వారా కళాబృందం సభ్యులు వివరించారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని, తల్లిదండ్రులను సరిగా చూసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ పి.గంగాధర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేత

జక్రాన్‌పల్లి , జూలై 4 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్ కార్మికుడు జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన నట్ట పెద్దభూమన్నకు గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. నట్ట పెద్ద భూమన్నకు ఎన్‌ఆర్ఐ రత్నగారి వంశీగౌడ్ రూ.లక్ష ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు. భూమన్న ఆరోగ్యం బాగలేనందున వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసినట్లు ఎన్‌ఆర్ఐ వంశీగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సత్తెం గౌడ్, ఉపాధ్యక్షుడు తిరుపతి, వసంత్‌రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సదాశివ్, సారంగపూర్ మండల అధ్యక్షుడు గంగరాజ్యం, రాజేందర్‌గౌడ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

నందిపేట ఎస్ఐగా శ్యాంరాజ్

నందిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నందిపేట ఎస్ఐగా జి.శ్యాంరాజ్‌ను నియమించారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి ఎస్ఐగా పని చేస్తున్న శ్యాంరాజ్ బదిలీపై నందిపేటకు రానున్నారు. నందిపేట ఎస్ఐగా పనిచేసిన ఎం.చిరంజీవిని జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీసు స్టేషన్‌కు జూన్ 21న ఉన్నతాధికారులు బదిలీ చేశారు. కొత్త ఎస్ఐగా శ్యాంరాజ్ త్వరలోనే పదవి బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

మహిళా సంఘాలకు రుణాల పంపిణీ


రుణాలను అందజేస్తున్న లీడ్ బ్యాంక్ మేనేజర్

నవీపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళాసంఘాలకు శుక్రవారం రుణాలను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మహిళా సంఘాలకు 2 కోట్ల రూపాయల రుణాలను జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ అశోక్ చౌహాన్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని తిరిగి సకాలంలో చెల్లించాలని కోరారు. ప్రతిఒక్కరూ పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం భూమేష్ గౌడ్, యూబీఐ మేనేజర్ దినేష్ సప్కాల్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల వితరణ

మెండోర, జూలై,4 (ఆంధ్రజ్యోతి): మండలంలో సావెల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులను స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయురాలు సావిత్రి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ తన స్వంత డబ్బులతో ఉచితంగా టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బషీరుద్దీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

శీతల శవపేటిక అందజేత

కోటగిరి, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన అభయహస్తం ఫౌండేషన్ నిర్వాహకులు బర్లమధు శుక్రవారం శీతల శవపేటికను అందజేశారు. గ్రామస్థుల సౌకర్యార్థం ఫ్రీజర్‌ను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే ఉచితంగా ఫ్రీజర్‌ను అందించామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పావులూరి వెంకటేశ్వర్ రావు, పీ.మోహన్ రావు, విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఖర్గే, చిత్రంలో సీఎం రేవంత్ రెడ్డి

క్రమశిక్షణకు మారు పేరు రోశయ్య

- యువనేతలకు ఆదర్శం ఆయన జీవితం
- మాజీ సీఎం రోశయ్య 92వ జయంతి సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి, పొన్నం
- చాగంటికి సత్కారంతో పాటు ప్రశంసా పత్రం

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ/ఖైరతాబాద్/రవీంద్రభారతి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణకు మారు పేరు.. అజాత శత్రువుగా తెలుగు ప్రజల మనసుల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న నేత మాజీ సీఎం కొణిజేటి రోశయ్య అని మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు కొనియాడారు. నేటి యువతరం రోశయ్య రాజకీయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రోశయ్య 92వ జయంతి సభను తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి మంత్రులు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, రోశయ్య కుటుంబ సభ్యులు శివసుబ్బారావు తదితరులు నివాళులర్పించారు. అనంతరం ప్రవచన కర్త, ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావును ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. చాగంటి మాట్లాడుతూ.. రోశయ్య గవర్నర్‌గా ఉన్న సమయంలో చెన్నైలో ప్రవచనాలు చెప్పేందుకు వెళ్లినప్పుడు రాజ్‌భవన్ నుంచి బయటకొచ్చి మరీ ఆయన స్వాగతం పలికారని గుర్తు చేసుకున్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి మాట్లాడుతూ.. రోశయ్య ఎప్పుడూ అందరికీ ఆదర్శ నాయకత్వాన్ని అందించే లక్ష్యంతో పనిచేశారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఆదర్శ రాజకీయ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ.. 16 ఏళ్ల అప్పులు చేయకుండా ఉన్న దాంట్లో నిధులు సర్దుబాటు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన గొప్ప నేత రోశయ్య అని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతి నిర్వహించడం అభినందనీయమని.. ఆయన వాగ్ధాటి, ఛలోక్తులను ఎవరూ మర్చిపోరని చెప్పారు. రోశయ్య ఆలోచనలు, ఆయన దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలను పార్టీలకతీతంగా ఇప్పుడు అనుసరించాల్సిన అవసరముందని గుత్తా అన్నారు. ఇటు డీజీపీ కార్యాలయంలోనూ రోశయ్య జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి అదనపు డీజీపీ మహేశ్ భగవత్ పూలమాల వేసి నివాళులర్పించారు.

రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖర్గే

మాజీ సీఎం రోశయ్య కాంస్య విగ్రహం హైదరాబాద్‌లో ఆవిష్కృతమైంది. లక్డీకాపూల్‌లోని సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో 450 కిలోల బరువుతో ఏర్పాటు చేసిన రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆయన జయంతి సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కార్యక్రమానికి హాజరయ్యారు. కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, దయానంద్, సీనియర్ నేతలు వి.హన్మంతరావు, కేవీపీ రామచంద్రరావు, టీజీ వెంకటేశ్, ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, రోశయ్య కుటుంబ సభ్యులు శివసుబ్బారావు, మూర్తి పాల్గొన్నారు.

గ్రూపులు కడతామంటే.. భయపడం!

(మొదటిపేజీ తరువాయి)

కమిటీల ఉమ్మడి, విస్తృత కార్యవర్గ సమావేశాల్లో ఖర్గే దిశానిర్దేశం చేశారు. ఇందులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి పాల్గొన్నారు.

తెలంగాణ.. కాంగ్రెస్‌కు మోడల్ స్టేట్!

తెలంగాణను కాంగ్రెస్ మోడల్ స్టేట్‌గా దేశానికి చూపనున్నట్లు ఖర్గే చెప్పారు. కాంగ్రెస్ సైద్ధాంతాలకు అనుగుణంగానే రేవంత్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులున్నా హామీలను సమర్థంగా అమలు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. నేతలు పార్టీ ఇచ్చిన పదవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తీరాలన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ సమావేశంలో చెప్పారు. ఇక రేవంత్ మంత్రివర్గంలో పనిచేయాలన్నది తన కోరికని, జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చెప్పారు.

మంత్రులపై సీఎం రేవంత్ అసంతృప్తి!

మంత్రులు, ఆయా జిల్లాల్లో ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న నేతల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నామినేటెడ్ పోస్టులకు ప్రతిపాదనలను షార్ట్ లిస్ట్ చేసి పంపాలని మంత్రులు, పీసీసీ చీఫ్‌ను నాలుగు నెలలుగా కోరుతున్నా.. స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రతిపాదనలు పంపితే వెంటనే ఆమోదిస్తానని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడగానే ప్రతిపాదనలను షార్ట్ లిస్ట్ చేసి ఉంటే.. నామినేటెడ్ పోస్టుల్లో ఒక టర్మ్ అవకాశాలు పూర్తయ్యేవని వివరించారు.

నెలాఖరుకల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీ:ఖర్గే

జూలై నెలాఖరుకల్లా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్, మంత్రులు, టీపీసీసీ



గాంధీభవన్ చేరుకున్న కాంగ్రెస్ చీఫ్ ఖర్గేతో సీఎం రేవంత్

చీఫ్‌కు ఖర్గే స్పష్టం చేశారు. దీన్ని సమన్వయం చేసుకునే బాధ్యత పీసీసీ చీఫ్‌దేనని.. పార్టీ కోసం కష్టపడిన వారికి, సమర్థులకే పదవులు ఇవ్వాలని సూచించారు. 'ప్రభుత్వంపై పార్టీ ఫిర్యాదు చేయడం చూశాం గానీ, పార్టీపై ప్రభుత్వం ఫిర్యాదు చేయడం ఇక్కడే చూస్తున్నా' అని ఖర్గే వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌కు ఖర్గే సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని, కాపాడుకోవాలని చెప్పారు.

పార్టీ పదవులను తేలికగా తీసుకోవద్దు: సీఎం

నేతలు పార్టీ పదవులను తేలికగా తీసుకోవద్దని సీఎం రేవంత్ సూచించారు. పార్టీ పదవులతో గుర్తింపు, గౌరవం దక్కుతాయని, రాజకీయాల్లో ఎదుగుదలకు దోహదపడతాయని చెప్పారు. భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరుగుతాయని, ఎక్కువ మందికి అవకాశాలు వస్తాయని వివరించారు. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని కోరారు. అందరూ కష్టపడి పనిచేసి.. కాంగ్రెస్‌ను రెండో సారి అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారమని ధీమావ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ మాట్లాడుతూసామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏం చేద్దాం?

ఈ నెల 7న క్రమశిక్షణా చర్యల కమిటీ భేటీ

తెలంగాణలో టీడీపీ కోవర్టులున్నారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, వాటిపై వచ్చిన ఫిర్యాదులపై టీపీసీసీ క్రమశిక్షణా చర్యల కమిటీ జూలై 7న గాంధీభవన్‌లో భేటీ కానుంది. ఆధారాలు చూపకుండా అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందంటూ టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఇప్పటికే ప్రకటించారు. పార్టీ ఎమ్మెల్యే అయినందున.. అనిరుధ్‌రెడ్డికి క్రమశిక్షణా చర్యల కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేస్తుందా లేక చర్యల కోసం ఏఐసీసీ క్రమశిక్షణా కమిటీకి సిఫార్సు చేస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇలా ఉంటే గాంధీభవన్‌లో ఛైర్మన్ మల్లురవి అధ్యక్షతన క్రమశిక్షణా చర్యల కమిటీ భేటీ అయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నేతల వివాదంపై పార్టీ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభిప్రాయం సేకరించింది. అనంతరం మీడియాతో నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులపై కమిటీ పెద్దలు తనతో మాట్లాడారన్నారు. చిన్న చిన్న బేధాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని, త్వరలో అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయని చెప్పారు.

డీ అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు చారిత్రాత్మక మైలురాయి

- సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్

హైదరాబాద్/సైదాబాద్/యాదగిరిగుట్ట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నేరాలు పాల్పడి జైలుకు వచ్చిన వారిలో పరివర్తన తీసుకురావడమే లక్ష్యంతో రాష్ట్ర జైళ్లలో డీ అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి, నేషనల్ లీగల్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. చంచల్‌గూడ జైలులో నివృత్తి డీ అడిక్షన్ సెంటర్‌ను శుక్రవారం హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. మత్తుకు బానిసైన ఖైదీలకు వైద్య చికిత్స, కౌన్సిలింగ్‌ల ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా డీ అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు అభినందనీయమని చెప్పారు. జస్టిస్ సుజోయ్‌పాల్ మాట్లాడుతూ ఖైదీలు మత్తు వ్యసనాన్ని అధిగమించి వారి జీవితాలను పునర్నించడానికి సహాయపడే వాతావరణం చంచల్‌గూడ జైలులో ఉందని ప్రశంసించారు. కాగా, అంతకు ముందు యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడిని జస్టిస్ సూర్యకాంత్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు. గర్భాలయంలో స్వయంభువులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్నిన్యాయమూర్తికి అందజేశారు. కాగా, బాలల హక్కుల రక్షణ అంశంపై 'వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్' అనే పేరుతో శని, ఆదివారాల్లో రాష్ట్ర స్థాయి స్టేక్ హోల్డర్ల సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి, హై కోర్ట్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొననున్నారు.



జస్టిస్ సూర్యకాంత్‌కు నృసింహుడి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఈవో

34 కోట్ల రన్యారావ్ ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

బెంగళూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బంగారం అక్రమ రవాణా కేసులో పట్టుబడిన నటి రన్యారావ్‌కు చెందిన రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. బెంగళూరు విక్టోరియా లే అవుట్‌లోని ఇల్లు, అర్కావతి లే అవుట్‌లో స్థలం, తుమకూరులో పారిశ్రామిక స్థలం, ఆనేకల్ తాలూకాలోని వ్యవసాయ భూమిని అటాచ్ చేశామని ఈడీ అధికారులు శుక్రవారం ప్రకటించారు. దుబాయ్ నుంచి రూ.12.56 కోట్ల విలువైన బంగారాన్ని తెస్తూ.. ఈఏడాది మార్చి 3న కెంపేగౌడ విమానాశ్రయంలో రన్యారావ్ పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ కేసులో రన్యారావ్, రాజు, సాహిల్‌జైన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురూ పరప్పన అగ్రహార జైలులో ఉన్నారు.

తెరుచుకున్న తుంగభద్ర గేట్లు!

గద్వాల/దోమలపెంట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు క్రమంగా వరద పెరుగుతోంది. కృష్ణా, తుంగభద్ర నదుల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో వరద పెరుగుతోంది. శుక్రవారం కర్ణాటకలోని తుంగభద్ర గేట్లు తెరుచుకున్నాయి. ప్రాజెక్టుకు 75,612 క్యూసెక్కుల ప్రవాహాలు చేరగా 58 గేట్లకు గాను 21 గేట్లను ఎత్తి 62,612 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 105.79 టీఎంసీలకు.. ప్రస్తుతం 75.84 టీఎంసీలున్నాయి. దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 1,09,777 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ఏపీ, తెలంగాణ విద్యుదుత్పత్తి కోసం 56,998 క్యూసెక్కులను వినియోగిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలకు ప్రస్తుతం 169.86 టీఎంసీలున్నాయి. తుంగభద్ర గేట్లు తెరవడంతో శ్రీశైలానికి వరద మరింత పెరిగే అవకాశముంది. ఇక ఆల్మట్టికి వరద స్థిరంగా కొనసాగుతోంది. 94,767 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. లక్ష క్యూసెక్కులను దిగువకు విడుస్తున్నారు. జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల ప్రవాహాలు వస్తుండగా 14గేట్ల ద్వారా 95,566, విద్యుదుత్పత్తి ద్వారా 29,494 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

బ్రిడ్జిలు, సొరంగాలున్న హైవేలపై టోల్ చార్జీలు సగానికి తగ్గింపు

న్యూఢిల్లీ, జూలై 4: జాతీయ రహదారులపై సొరంగాలు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు లేదా ఎలివేటెడ్ హైవేలు వంటి నిర్మాణాలున్న భాగాలకు టోల్ రేట్లను కేంద్ర ప్రభుత్వం 50శాతం వరకు తగ్గించింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ టోల్ చార్జీలను లెక్కించడానికి కొత్త పద్ధతి/ఫార్ములాను నోటిఫై చేస్తూ ఈ నెల 2న నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. జాతీయ రహదారిపై ఉండే ప్రతి కిలోమీటరు వంతెనలు లేదా సొరంగాలకు వాహనదారులు సాధారణ టోల్ కన్నా పది రెట్లు ఎక్కువ చెల్లిస్తున్నారు. దీన్ని సవరిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, సొరంగాలున్న ప్రాంతాల్లో టోల్ రేటును 50 శాతం వరకు తగ్గించినట్లు ఓ అధికారి పేర్కొన్నారు.

పీఎం కిసాన్ కోసం మద్నూర్ రైతుల ఎదురుచూపులు

PM KISAN
Government of India

మద్నూర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాల్లో ఒకటి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం. ఈ పథకంలో చేరిన రైతులకు పంటల పెట్టుబడికి మూడు విడతలుగా ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రూ. రెండు వేల చొప్పున మొత్తం సంవత్సరానికి రూ.6 వేల ఆర్థికసాయాన్ని అందిస్తుంది. చిన్న, సన్న కారు రైతుల కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంలో చివరగా 2019 మార్చి వరకు చేరిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ డబ్బులు పడుతున్నాయి. ఆ తరువాత నుంచి ఇప్పటి వరకు ఎంత మంది రైతులు దరఖాస్తు చేసుకున్న పథకానికి ఎంపిక కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకానికి 2019 మార్చి వరకే కటప్ తేదీని పెట్టడంతో అనేకమంది రైతులు ఈ పథకంలో చేరేందుకు ఎదురు చూస్తున్నారు. మద్నూర్ ఉమ్మడి మండలంలో 13,971 మంది రైతులు ఉండగా ప్రస్తుతానికి 12,112 మంది రైతులు మాత్రమే పీఎం కిసాన్ పథకం ద్వారా పంట పెట్టుబడి సాయాన్ని పొందుతున్నారు. దీంతో మిగతా రైతులు కట్ ఆఫ్ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు.

● కట్ ఆఫ్ తేదీ ప్రకటించగానే రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం : ఏవో రాజు

పీఎం కిసాన్ పథకంపై కేంద్ర ప్రభుత్వం కటఫ్ తేదీని పెట్టక పోవడంతో అర్హులైన రైతులు పథకంలో చేరడం కోసం ఎదురు చూస్తున్నారు. పీఎం కిసాన్ పథకానికి అర్హులైన రైతులను ఎంపిక చేసేందుకు ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి కటఫ్ తేదీని పెట్టింది. 2019 మార్చి కటఫ్ తేదీ అమలు చేశాక మళ్లీ ఆరు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కటఫ్ తేదీని పెంచలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం.

ప్రారంభానికే ముందే ధ్వంసమైన డివైడర్

- అధ్వానంగా డిచ్‌పల్లి-నిజామాబాద్ రోడ్డు డివైడర్
- పిచ్చి మొక్కలు పెరిగి కళావిహీనంగా తయారైన వైనం..



డిచ్‌పల్లిలో రైల్వే స్టేషన్ ఎదుట ధ్వంసమైన డివైడర్



డిచ్‌పల్లిలో వాహనాలు ఢీకొని ధ్వంసమైన డివైడర్

'ఆంధ్రజ్యోతి' పరిశీలన



డిచ్‌పల్లి-నిజామాబాద్ రోడ్డు మధ్యలో డివైడర్ మధ్యలో పిచ్చి మొక్కలు

డిచ్‌పల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి - నిజామాబాద్ ప్రధాన రోడ్డు మధ్యలో నిర్మించిన డివైడర్ ప్రారంభానికే ముందే ధ్వంసమవుతుంది. ఇప్పటికే పలు చోట్ల వాహనాలు డివైడర్‌ను ఢీకొనడంతో డివైడర్ దెబ్బతింది. 2 ఏళ్ల క్రితమే నిర్మించి ఈ డివైడర్ మధ్యలో డిచ్‌పల్లి నాగపూర్ గేట్ నుంచి నడిపల్లి గ్రామం వరకు సెంట్రింగ్ లైటింగ్ ఏర్పాటు చేయక పోవడంతో రాత్రుల్లో వాహనదారులు ఈ డివైడర్‌ను ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభించిన పనులు ఇంత వరకు పూర్తి చేయక పోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధి కారులు స్పందించి డివైడర్‌ను మర మ్మతు లు చేయించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా డివైడర్ మధ్యలో పెరిగిన పిచ్చిమొక్కలు కళా విహీనంగా కనబడుతన్నాయని వెంటనే వన మహో త్సవంలో భాగంగా మంచి మొక్కలు నాటించాలని వాహనదారులు కోరుతున్నారు.

రేషన్.. పరేషాన్!

- కాసులిస్తేనే కొత్త రేషన్ కార్డు మంజూరు
- ఒక్కో కార్డుకు రూ.2వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు
- పేదలకు తప్పని ఇబ్బందులు

రుద్రూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల జారీకి పచ్చజెండా ఊపింది. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులను మంజూరు చేయలేదు. కొత్త కార్డులు ఇవ్వకపోవడంతో పాటు కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడానికి వీలు లేకుండా పోయింది. దీంతో రేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్‌లో, ఆఫ్ లైన్‌లో చేసుకున్న దరఖాస్తులు గుట్టలుగా పేరుకుపోయాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు యాడ్ చేస్తున్నారు. అయితే ఇదే ఆసరాగా తీసుకున్న కొందరు వక్రమార్గాన్ని ఎంచుకున్నారు. పేద, మధ్య తరగతి ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు రేషన్ కార్డు ఇప్పిస్తామని అడిగినంత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. డబ్బులు ఇచ్చిన వారికి వెంటనే కొత్త కార్డు చేతిలో పెడుతున్నారు. డబ్బులు ఇవ్వని వారు కార్డు ఎప్పుడు వస్తోందోనని ఎదురు చూడకతప్పడం లేదు.

● కాసులిస్తేనే కార్డు.. లేదంటే బేజారు

రుద్రూరు మండలంలో ఎంతో మంది లబ్దిదారులు కొత్త రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. రేషన్ కార్డుల జారీలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. డబ్బులు ఇస్తేనే రేషన్ కార్డు వస్తుందన్న ప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది. గ్రామాల్లో ఈ దందా చేసే వారి ఇంటి చుట్టు ప్రజలు డబ్బులు పట్టుకుని పరుగులు పెడుతున్నారు. డబ్బులు లేని వారు తహసీల్దార్ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. పారదర్శకంగా రేషన్ కార్డులు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

● నిజామాబాద్ అడ్డాగా..

నిజామాబాద్ జిల్లా కేంద్రమే అడ్డాగా రేషన్ కార్డుల దందా కొనసాగుతుందన్న విమర్శలు వస్తున్నాయి. కొందరు సిబ్బందితో కుమ్మక్కై కాసులు ఇచ్చే వారి రేషన్ కార్డులకు అప్రోల్ ఇస్తున్నారు. కాసులు ఇవ్వకపోతే ఆన్‌లైన్ వారి వివరాలను ఓకే చేయడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అధికారులు కట్టడి కోసం చర్యలు చేపడితే తప్ప సామాన్యులకు రేషన్ కార్డులు జారీ అయ్యే పరిస్థితులు కనిపించడం లేదు.

● రూ.3వేల వరకు వసూలు

కొత్త రేషన్ కార్డు కావాలన్న, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు యాడ్ చేయాలన్న ముడుపులు చెల్లించకతప్పడం లేదు. ఒక్కో రేషన్ కార్డుకు 2వేల నుంచి 3వేల రూపాయల వరకు అక్రమార్కులు వసూలు చేస్తున్నారు. ఓ అధికారి ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మీసేవ నిర్వాహకులతో కుమ్మక్కై కాసులు ఇచ్చిన వారి రేషన్ కార్డులకు అప్రోల్ ఇస్తున్నారు. ఈ బాగోతంపై విచారణ జరిపితే తప్ప పేదలకు న్యాయం జరిగే పరిస్థితి లేదు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి..!!



చేప పిల్లల విడుదల జరిగేనా!?

- గతేడాది కామారెడ్డి జిల్లాలో 775 చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేసిన మత్స్యశాఖ అధికార యంత్రాంగం
- రెండేళ్లుగా సరఫరా చేసిన చేప పిల్లలకు బిల్లులు చెల్లించని ప్రభుత్వం
- కురుస్తున్న వర్షాలతో ఈ యేడు చిగురిస్తున్న మత్స్య కార్మికుల ఆశలు

నిజాంసాగర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల ఉద్ధరణ కోసం ప్రవేశపెట్టిన ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం ఏడాది కార్యరూపం దాల్చేనా!? అని మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకాన్ని 2015-16 ఆర్థిక సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మత్స్య కార్మికుల ఉద్ధరణ కోసం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద దాదాపు 8 ఏళ్లగా ప్రాజెక్టులతో పాటు జిల్లాలోని చెరువుల్లో వంద శాతం రాయితీపై చేప పిల్లలను విడుదల చేస్తూ వచ్చింది. గత సంవత్సరం ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం ఆలస్యంగా నిర్వహించారు. రెండేళ్లుగా చేప పిల్లలను సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో స రఫరా చేసిన కాంట్రాక్టర్లు మత్స్యశాఖ ఉన్నత అధికారుల ముందు బి ల్లుల కోసం గగ్గోలు పెట్టుకున్నారు. సరఫరా చేసిన చేప పిల్లలకు బిల్లు లు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ ఉన్నతాధి కారులు కాంట్రాక్టర్లకు నచ్చజెప్పారు. దీంతో గత ఏడాది ఆలస్యంగా రిజర్వాయర్లతో పాటు చెరువుకుంటలో రెండు కోట్ల 80 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. జిల్లాలో 775 చెరువులతో పాటు ని జాంసాగర్ కౌలాస్‌నాలా ప్రాజెక్టులు సింగీతం రిజర్వాయర్‌లో చేప పి ల్లలను విడుదల చేశారు. జిల్లాలో 246 మత్స్య పారిశ్రామిక సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల ఆధీనంలో ఉన్న చెరువుల్లో కూడా ప్రభుత్వం చేప పిల్లలను విడుదల చేస్తూనే ఉంది. సంఘాలకు కేటాయించిన చె రువుల లీజును మత్స్య శాఖకు చెల్లిస్తూ ఉంటారు. జిల్లాలోని మత్స్య కార్మికుల జీవనోపాధి కోసమే ఈ చేప పిల్లలను విడుదల చేస్తూనే ఉన్నప్పటికీ మత్స్య శాఖ చెరువుకుంటల రిలీజును వసూలు వసూలు చేసి రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలిచింది. వర్షాకాలం ప్రారంభమై దాదాపు నెల రోజులు అవుతున్నప్పటికీ వర్షాలు అడపాదడపా కురు స్తూనే ఉన్నాయి. ప్రాజెక్టులతో పాటు చెరువుల్లో కూడా నీటి సామర్థ్యం పెరుగుతూ ఉండడంతో మత్యకారుల ఆశలు చిగురుస్తూనే ఉన్నాయి. గత సంవత్సరం ప్రాజెక్టుల్లో 50శాతం మేరకే చేప పిల్లలను విడుదల చేసి ప్రభుత్వ యంత్రాంగం చేతులు దులుపుకున్న దాఖలాలు కోస మెరుపు. ఏడాది ప్రభుత్వం ఉచిత చేప పిల్లల సరఫరా కోసం ఇప్పటికీ టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. మత్స్యకారుల ఉద్ధరణ చేపల విక్రయంతోనేనని పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 775 చెరువుల్లో ఇప్పటికే 30 శాతం నీటి సామర్థ్యం ఉన్నప్పటికీ.. కురుస్తున్న వర్షాలకు పూర్తిస్థాయిలో నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి మత్స్యకారుల ఉద్ధరణ కోసం ప్రవేశపెట్టిన ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని త్వరితగతిన కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలని మత్స్య కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



నిజాంసాగర్ ప్రాజెక్టులో గత సంవత్సరం చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు (ఫైల్)

పంటలకు సరిపడా ఎరువుల నిల్వలు

(ఐదో పేజీ తరువాయి)

పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నామని భరోసా కల్పించారు. అంతకు ముందు కలెక్టర్ మాక్లూర్ తహసీల్దార్ , ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆయా కేటగిరీల వారిగా విభజిస్తు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించి తహసీల్దార్ శేఖర్‌కు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన గురించి వాకబ్ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన ముందస్తు చర్యలను చేపట్టాలని ఎంపీడీవో నర్సింహారెడ్డిని ఆదేశించారు. చిన్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. మంజూరు పొందిన లబ్ధిదారులందరు ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటు అందించాలన్నారు. అమ్రాద్ తాండా, కాలువ గట్టుమీద వనమహోత్సవంలో భాగంగా గత సంవత్సరం నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పచ్చదనాన్ని పెంపొందిస్తు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తు వనమహోత్సవం కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తుంటే క్షేత్రస్థాయిలో నిర్వహణను సరిగా పట్టించుకోకపోతే ఎలా అని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటిన ప్రతీ మొక్క బ్రతికేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

రెంజల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. అధికారులు సమన్వయంతో నిర్మాణ పనులను పరిశీలించాలన్నారు. లబ్ధిదారుల అవసరం మేరకు మహిళ సంఘాల్లో రుణాలను పొందవచ్చని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులతో పాటు పనితీరును పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర గౌడ్, కారోబార్ అనంతయ్య తదితరులున్నారు.

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



బీఆర్ఎస్ నేతలతో మాట్లాడుతున్న కేసీఆర్

సుభాష్‌నగర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జిల్లాకు చెందిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ కలిశారు. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో శుక్రవారం కేసీఆర్ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై నేతలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. తన ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా నేతలకు తెలిపారు.

అకాడమిక్ అంశాలపై గిరిరాజ్‌లో సెమినార్

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యారచనలు మరియు ప్రాజెక్టు నివేదికలు అనే అంశంపై ఒక్కరోజు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన వహించి మాట్లాడారు. డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు ఇటువంటి పరిశోధన అంశాలపై అవగాహన పెంపొందించుకుంటే ఉన్నత చదువులలో పరిశోధనపత్రాలను, పీహెచ్‌డీ థిసీస్‌లను రూపొందించడం సులువు అవుతుందన్నారు. ముఖ్యవక్త డాక్టర్ జాన్‌సుఖుమార్ మాట్లాడుతూ పరిశోధన పద్ధతులను వివరించారు. ఈ సదస్సులో మరోవక్త శ్యామ్‌కుమార్, గంగాధర్, స్వామి, రంగరత్నం, రాజేష్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్,



సభకు హాజరైన నిజామాబాద్ రూరల్ నాయకులు

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గ్రామస్థాయి నేతలతో శుక్రవారం హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో నిర్వహించిన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ సమ్మేళనానికి జిల్లా నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన బోధన్, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తరలివెళ్లారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడే నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు ఏఐసీసీ అధ్యక్షులతో నేరుగా గ్రామస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హైదరాబాద్ తరలివెళ్లారు. ఉదయం నుంచి ప్రత్యేక వాహనాలలో నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌కు వెళ్లారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ సొంత జిల్లా కావడంతో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ ఇంచార్జిలు కార్యకర్తలను తరలించేలా ఏర్పాట్లు చేశారు. జిల్లాకు చెందిన సీనియర్ నాయకులంతా ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బోధన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు మానాల మోహన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, తాహెర్‌బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశవేణు, సీనియర్ నాయకులు శేఖర్‌గౌడ్, నగేష్‌రెడ్డి, ముప్పగంగారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నాయకులు రత్నాకర్, దయాకర్‌గౌడ్, రామకృష్ణ, రామర్తిగోపి, తదితరులు పాల్గొన్నారు.

ఎండు గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

సుభాష్‌నగర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఎండు గంజాయి అమ్ముతున్న లక్ష్మీనర్సింహా అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 250 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు ఉదయం దుబ్బ బైపాస్ రోడ్డు వద్ద గంజాయి అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా రేంజల్ మండలం నీలా గ్రామానికి చెందిన లక్ష్మీనర్సింహా ఎండు గంజాయి అమ్ముతుండగా పట్టుకున్నామని తెలిపారు. అతని వద్ద నుంచి 250 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై నర్సింహాచారి, హెడ్‌కానిస్టేబుల్ భూమన్న, రాజన్న, కానిస్టేబుల్ బోజన్న, విష్ణు, అవినాష్, సాయికుమార్, రాంబచ్చన్, తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సానిటేషన్ వర్కర్‌ను ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించడం సరికాదని వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న సానిటేషన్ వర్కర్‌ను ఆమెపై ఎలాంటి అభియోగాలు లేకుండా తొలగించడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. ఆ కార్మికురాలిపై కుటుంబం ఆధారపడి ఉందని ఆమె జీవనోపాధిని దెబ్బకొట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఆమెను విధుల్లోకి తీసుకోవాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, అలకనంద, రమా, హేమ, సవిత, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ట్రాఫిక్ ఏఎస్సై

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కోర్టు చౌరస్తాలో ఓ వృద్ధురాలు పిడ్స్ వచ్చి రోడ్డుపై పడిపోగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి మానవత్వం చాటాడు. పిడ్స్ వచ్చిన మహిళకు వెంటనే తాళం చెవి చేతిలో పెట్టి ఆమె స్పృహ వచ్చేలా చేశారు. స్పృహలోకి వచ్చిన ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలంలో వృద్ధురాలు కిందపడగానే స్పందించి సపరియలు చేసిన ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డిని స్థానికులు అభినందించారు.

యూరియా కోసం ఆందోళన వద్దు

ఇందల్వాయి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో రైతులకు తగినంత యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏవో ప్రవీణ్ అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీ గోదాంను ఆయన పరిశీలించారు. ఇందల్వాయి, నల్లవెల్లి సొసైటీ గోదాముల్లో రైతులకు సరిపడా యూరియా బస్తాలు ఉన్నాయని అవసరం మేరకే వాడుకోవాలని సూచించారు. సొసైటీల ద్వారా కాకుండా ప్రైవేటు డీలర్ల వద్ద కూడా యూరియా బస్తాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే 950 మెట్రిక్ టన్నుల యూరియా బస్తాలను రైతులకు అందించామన్నారు. ఈపాస్ మిషన్ ద్వారానే యూరియా అమ్మకాలు చేపడుతున్నామన్నారు.

ఘనంగా అంతర్గత క్రీడా పోటీలు

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నగర శివారులోని విజయ్ హైస్కూల్‌లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను పాఠశాల 28వ అంతర్గత క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత లక్ష్యం, అంకితభావం, కష్టపడే తత్వం లాంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపాల్ విజేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఇందల్వాయి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని గన్నారం గ్రామంలో ఎంపీడీవో అనంత్‌రావు శుక్రవారం పర్యవేక్షించారు. ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. దోమలు పెరగకుండా నీటి నిల్వలను తొలగించాలని గ్రామ కార్యదర్శులకు ఆదేశించారు. ఇంటింటికి తిరిగి దోమ లార్వాలను గుర్తించి దోమల వల్ల కలిగే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ఎల్‌ఎంహెచ్‌పీ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి షఫూర్, కారోబార్ మోహన్, ఆశావర్కర్లు రేణుక, తదితరులు పాల్గొన్నారు.

పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సమగ్ర శిక్ష నిజామాబాద్ జిల్లాలోని 13 భవిత కేంద్రాలలో ఫిజియోథెరపిస్ట్ పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. విజిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు హానరేరియం రూ.1000 చెల్లించడం జరుగుతుందని బీపీటీ/ఎంపీటీ ఉన్న అభ్యర్థులు ఇంటర్న్‌షిప్‌తో పాటు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాను అన్ని ధృవీకరించబడిన విద్యార్హత పత్రాలతో పాటు ఫోటో జతచేసి రూమ్ నెంబర్ 117 కలెక్టరేట్‌లో అందజేయాలన్నారు. జిల్లాలోని బాల్కొండ, భీంగల్, చందూర్, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, కమ్మర్‌పల్లి, కోటగిరి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, రుద్రూర్, సిరికొండ, ఏర్గట్లలో ఉన్న భవిత కేంద్రాలలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. వివరాలకు శ్రీనివాస్‌రావు సీఎంవో సమగ్ర శిక్షా అభియాన్ 9866071090 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

యూనివర్సిటీలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యాసంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు అధ్యయన కేంద్ర రీజినల్ కోఆర్డినేటర్ రంజిత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆగస్టు 13వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ (ఎంపీసీ, బీజెడ్‌సీ) కోర్సులు, ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ కోర్సులు, డిప్లొమా బీఎల్‌ఐఎస్‌సీ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకొని ఒరిజినల్స్‌తో పాటు జిరాక్స్ కాపీలు, ఒక ఫొటోతో గిరిరాజ్ కళాశాలలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు బిఆర్ఏవోయుఆన్‌లైన్.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

కలెక్టరేట్‌లో మాజీ సీఎం రోశయ్య జయంతి

నిజామాబాద్ అర్బన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలు జరిపారు. రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్

మోపాల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే ఎన్నికల్లో బూత్ స్థాయి అధికారులకు ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఏర్పాటు చేసిన బీఎల్‌వో అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఆర్డీవో రాజేంద్రకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు నిర్వహించాల్సిన బాధ్యతలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు కలిగే విధంగా చూడాలన్నారు. సమావేశంలో ఆర్డీవోతో పాటు తహసీల్దార్ రామేశ్వర్, ఆర్ఐ రాజేశ్వర్, ఆయా గ్రామాలకు చెందిన బీఎల్‌వో అధికారులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

నిజామాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం జిల్లాకు రానున్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కలెక్టరేట్‌లో ఉదయం 11 గంటలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, భూమి సమస్యలు, సబ్‌ప్లాన్ నిధుల ఖర్చు అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షిస్తారు. బాధిత కుటుంబాల నుంచి వినతి పత్రాలను ఆయన స్వీకరిస్తారు.

నత్తనడకన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

(ఐదో పేజీ తరువాయి)

3వేల రూపాయల వరకు తీసుకునే వారు ప్రస్తుతం 3వేల నుంచి 4వేల మధ్యన తీసుకుంటున్నారు. వెయ్యి రూపాయల వరకు ట్రిప్పుకు పెరిగింది. కంకర గతంలో 2వేల నుంచి 2500లకు ట్రిప్పు వేయగా ప్రస్తుతం 3500నుంచి 4వేల మధ్యన అమ్మకాలు చేస్తున్నారు. ఐరన్ టన్ను ధర గతంలో 53వేల నుంచి 55వేల రూపాయల మధ్య ఉండగా ప్రస్తుతం 55నుంచి 57 వేల మధ్యన ఉంది. ఐరన్ కూడా సుమారు 2వేల వరకు ధర పెరిగింది. మొరం గతంలో ట్రాక్టర్‌కు వెయ్యి రూపాయలకు పోసేవారు ప్రస్తుతం 1500పైగా వసూలు చేస్తున్నారు. ఇదే రీతిలో ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వస్తువులు కూడా ధరలు పెరిగాయి. అయినా ఏళ్ల తరబడి కల నెరవేరుతుండడంతో లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణం కోసం మొగ్గు చూపుతుతున్నారు. పూర్తి స్థాయిలో ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆషాడమాసం కావడం, నిర్మాణాలకు ముహూర్తాలు లేకపోవడం వల్ల శ్రావణమాసంలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

జిల్లా యంత్రాంగం దృష్టి

జిల్లాలో ఇళ్ల నిర్మాణం ఎక్కువగా కాకపోవడం వల్ల యంత్రాంగం దృష్టి పెట్టింది. ఇందిరమ్మ ఇళ్లన్ని మహిళల పేరుమీదనే మంజూరు చేస్తున్నారు. జిల్లాలో అన్ని గ్రామాల పరిధిలో మహిళా గ్రూప్ సభ్యులు ఉన్నారు. ఇందిరమ్మ ఇళ్లు గ్రూప్ సభ్యులకు మంజూరైతే ఇళ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహిళా గ్రూప్ సభ్యులకు 50వేల రూపాయల నుంచి 2లక్షల రూపాయల వరకు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలను అందిస్తున్నారు. జిల్లాలో గ్రూప్ సభ్యుల్లో 1452మంది ఇందిరమ్మ లబ్ధిదారులు ఉండడంతో వీరికి బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలను అందిస్తున్నారు. ఈ లబ్ధిదారుల కోసం ఆయా బ్యాంకులనుంచి 15.89కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశారు. ఒక్కొక్క లబ్ధిదారుల అవసరాలను బట్టి 50వేల నుంచి 2లక్షల రూపాయల వరకు ఈ లింకేజీ రుణాలను అందిస్తున్నారు. జిల్లాలో మంజూరైన మొదటి విడత అన్ని ఇళ్లను త్వరగా నిర్మాణం చేపట్టే విధంగా జిల్లా యంత్రాంగం ప్రయత్నాలు చేస్తుంది. గృహనిర్మాణ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా గ్రామీణ ప్రాంతంలోని లబ్ధిదారులతో సమన్వయం చేసుకుంటు ఈ ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. నిర్ణీత సమయంలో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి రెండో విడత కింద మంజూరయ్యే ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను చేసే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం ఇళ్ల నిర్మాణం చేపడితే మొదటి విడత కింద నిర్మాణమైన ఇళ్లను చూస్తే రెండో విడత ఇళ్లు త్వరగా చేపడతారని అధికారులు భావిస్తున్నారు. బేస్‌మిట్ పూర్తయిన ఇళ్లకు కావాల్సిన నిధులను వారి ఖాతాల్లో జమ చేసే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు. కలెక్టర్ టి.వినయ్‌కృష్ణా రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారుల సమాచారం బట్టి శ్రావణ మాసంలో మొత్తం ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా ఇప్పటి నుంచే అధికారులు ఈ ప్రయత్నాలను చేస్తున్నారు.



చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.210	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.220	రూ.270	రూ. 290

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.98,200	రూ.90,600	రూ.1095

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మెట్రో ఇన్ డినో (హిందీ) (10.10)
: సోలో బాయ్ (1.35)
: తమ్ముడు (4.25, 7.35, 10.45)
స్క్రీన్-2 : షో టైమ్ (10.05)
: కుబేరా (12.30, 4.10, 7.50, 10.40)
స్క్రీన్-3 : జురాసిక్ వరల్డ్ (తెలుగు) (10.10, 1.00)
: కన్నప్ప (3.50, 10.45)
: ఎఫ్-1 ది మూవీ (ఇంగ్లీష్) (7.30)
స్క్రీన్-4 : ఎఫ్-1 ది మూవీ (ఇంగ్లీష్) (10.20)
: 3బిహెచ్‌కె (1.35, 7.55)
: సితారే జమీన్ పర్ (హిందీ) (4.30)
: మెట్రో ఇన్ డినో (హిందీ) (10.50)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : తమ్ముడు (1.40, 7.20, 10.20)
: 3బిహెచ్‌కె (4.35)
స్క్రీన్-2 : జురాసిక్ వరల్డ్ (తెలుగు 3డి) (11.00, 4.40, 10.30)
: కుబేరా (1.30, 7.20)
స్క్రీన్-3 : 3బిహెచ్‌కె (11.00, 7.20)
: కన్నప్ప (1.40, 10.30)
: సోలో బాయ్ (4.45)

దేవి : కన్నప్ప (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కుబేరా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : జురాసిక్ వరల్డ్ (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: తమ్ముడు (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్











